నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

03.
9 ఏప్రిల్ 2025
పేజీలు 8

**ఆయుధాల దిగుమతి**

ఆయుధాల దిగుమతికి సంబంధించి స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక మార్చి 10న విడుదలైంది. దీనిలో టాప్ దిగుమతిదారుల్లో ఉక్రెయిన్ మొదటి స్థానం, భారత్ రెండో స్థానంలో ఉండగా, ఆ తరువాతి స్థానాల్లో ఖతార్, సౌదీ అరేబియా, పాకిస్థాన్, జపాన్ ఉన్నాయి. టాప్ ఎగుమతిదారుల జాబితాలో అమెరికా మొదటి, ఫ్రాన్స్ రెండో స్థానాల్లో ఉండగా, తరువాతి స్థానాల్లో రష్యా, చైనా, జర్మనీ, ఇటలీ ఉన్నాయి.

# ముల్కీ రూల్‌ను సవరించే అధికారం ఎవరికి ఉంది?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**తెలంగాణ ఉద్యమ చరిత్ర**

**1. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. రాజ్యాంగంలోని 35(బి) అధికరణ ద్వారా ముల్కీ నిబంధనలకు రాజ్యాంగ రక్షణలు కల్పించారు
బి. హైదరాబాద్ జనరల్ రిక్రూట్‌మెంట్ రూల్స్– 1955ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 309 కింద రూపొందించారు
సి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 35(బి)ని సవరించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంది

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**సమాధానం: 1**

**వివరణ:** ముల్కీ నిబంధనలకు రాజ్యాంగ రక్షణ

- 1950, జనవరి 26 భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు హైదరాబాద్ రాష్ట్రంలో ముల్కీ నిబంధనలు అప్పటికే అమల్లో ఉన్నందున రాజ్యాంగంలోని 35(బి) అధికరణ ద్వారా ముల్కీ నిబంధనలకు రాజ్యాంగ రక్షణలు కల్పించింది ప్రభుత్వం.

**ఆర్టికల్ 35(బి) ప్రకారం**

- ఆర్టికల్ 16(3) ప్రభుత్వ ఉద్యోగాల్లో నివాసం ఆధారంగా పరిమితులను విధించడానికి (రిజర్వేషన్ల అమలు) సంబంధించి రాజ్యాంగం అమల్లోకి రాకముందు ఉన్న చట్టాలు కొనసాగుతాయి.
- ఆర్టికల్ 372 ప్రకారం పూర్వపు శాసనాలకు మార్పులు, చేర్పులు, సవరణలు చేసి కొత్త చట్టాలు కూడా పార్లమెంట్ రూపొందించుకోవచ్చు.
- హైదరాబాద్ జనరల్ రిక్రూట్‌మెంట్ రూల్స్– 1955
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 309 కింద ఈ రూల్స్‌ను రూపొందించి ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా జారీ చేశారు.
- ఆర్టికల్ 309: కేంద్ర, రాష్ట్రాల్లో పని చేస్తున్న ఉద్యోగుల నియామకం, ఉద్యోగ నిబంధనలు

**2. రాష్ట్ర పునర్విభజన చట్టం 1956లో ముల్కీ నిబంధనలకు రక్షణ కల్పించిన సెక్షన్ ఏది?**

1) 309 2) 107 3) 119 4) 3

**సమాధానం: 3**

**వివరణ:** ముల్కీ నిబంధనలకు రాష్ట్ర పునర్విభజన చట్టం– 1956

- రాష్ట్ర పునర్విభజన చట్టం 1956లోని సెక్షన్ 119 ప్రకారం కొత్త రాష్ట్రాల్లో చేర్చిన ప్రాంతాల్లో పూర్వం అమల్లో ఉన్న చట్టాలను ఆ ప్రాంతాల్లో తరువాత కూడా యథాతథంగా అమలు చేయాలి.
- దీని ప్రకారం 1955, నవంబర్ 9న హైదరాబాద్ రాష్ట్ర రాజ్‌ప్రముఖ్ ద్వారా జారీచేసిన ముల్కీ నిబంధనలు తెలంగాణ ప్రాంతంలో అమలు చేయాలి.
- ఈ విధమైన ముల్కీ రూల్స్‌ను జీవోలు, సర్క్యులర్లు, శాసనసభ చట్టాల ద్వారా సవరిస్తే అవి చెల్లవు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 35(బి) కింద అమల్లోకి వచ్చిన ముల్కీ రూల్‌ను సవరించే అధికారం కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉంది.

**3. పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ యాక్ట్–1957లో ఏ సెక్షన్‌లో ముల్కీ రక్షణలు పేర్కొన్నారు?**

1) 2 2) 3 3) 5 4) అన్నీ

**సమాధానం: 2**

**వివరణ:** సెక్షన్–3

- తెలంగాణలోని ముల్కీ నిబంధనలు అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ యాక్ట్ 1957లోని సెక్షన్–3లో ముల్కీ అంశాలను చేర్చారు.
- ఈ సెక్షన్ 3(1)సి ప్రకారం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన సబార్డినేట్ ఉద్యోగాల్లో లేదా స్థానిక సంస్థలకు చెందిన ఉద్యోగాల్లో ఉద్యోగుల నియామకానికి సంబంధించి నివాసార్హత నిబంధనలను విధించవచ్చు.
- దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఏర్పడే నాటికి 15 సంవత్సరాలుగా తెలంగాణలో నివాసం ఉన్న వ్యక్తిని ముల్కీగా పరిగణిస్తారు.
- జంట నగరాల్లోని శాఖాధిపతి కార్యాలయాలు (హెచ్ఓడీ), సెక్రటేరియట్‌లోని ఖాళీగా ఉన్న ప్రతి మూడు ఉద్యోగాల్లో రెండు ముల్కీలకు ఇవ్వాలని రూల్స్‌లో పేర్కొన్నారు.
- ఈ చట్టంలోని సెక్షన్–5 ప్రకారం చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి సెక్షన్–3లో కల్పించిన రక్షణలు 5 సంవత్సరాలు మాత్రమే అమల్లో ఉంటాయి.
- ప్రత్యేక పరిస్థితుల్లో అర్హతగల స్థానికులు లభించకపోతే సెక్షన్–3ని సడలించి స్థానికేతరులను నియమించుకోవచ్చని పై చట్టంలో పేర్కొన్నారు.

**4. కింది వాటిలో తప్పు జతను గుర్తించండి?**

ఎ. 1969, జనవరి 3 జస్టిస్ కుప్పుస్వామి హైకోర్టు తీర్పు– నాన్ ముల్కీలకు అనుకూలంగా తీర్పు
బి. 1969, ఫిబ్రవరి 3 జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పు– ముల్కీలకు అనుకూలంగా తీర్పు
సి. 1969, ఫిబ్రవరి 20 జగన్‌మోహన్ రెడ్డి ఆవుల సాంబశివరావు డివిజన్ బెంచ్ తీర్పు– ముల్కీ నిబంధనలు రాజ్యాంగ సమ్మతమేనని తీర్పు
డి. 1970, డిసెంబర్ 9 హైకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు (జస్టిస్ కుమారయ్య నేతృత్వం)– ముల్కీ నిబంధనలు చెల్లవని తీర్పు

1) ఎ, బి 2) బి, డి 3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

**సమాధానం: 2**

**వివరణ:** హైకోర్టు తీర్పు (1969, ఫిబ్రవరి 3)

- ఈ తీర్పు తరువాత 1969 ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి 1969, జనవరి 21న జీవో 36ను విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం 1969, ఫిబ్రవరి 28లోపు స్థానికేతరులను తమ ప్రాంతాలకు పంపివేస్తామని పేర్కొంది.
- వెంటనే జీవో 36పై ఆంధ్ర ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు.
- 1969, ఫిబ్రవరి 3న హైకోర్టు సింగిల్ బెంచ్ (జడ్జి చిన్నప రెడ్డి) ముల్కీ నిబంధనలు అమలు చేసిన పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (నివాసార్హతలు) చట్టం– 1957
- సెక్షన్–3 ప్రాథమిక హక్కులకు వ్యతిరేకం కాబట్టి సెక్షన్–3లోని నిబంధనలను అమలు చేయడానికి జారీచేసిన జీవో 36ను కొట్టివేస్తున్నాం అని తీర్పు ఇచ్చారు.
- పై తీర్పునకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయడంతో హైకోర్టు ఇద్దరు న్యాయమూర్తులతో (పీ జగన్‌మోహన్ రెడ్డి) న్యాయనిపుణుల సంఘాన్ని నియమించింది.
- హైకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు (1970, డిసెంబర్ 9): పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పీ లక్ష్మణరావు, ఇతర ఆంధ్ర ఉద్యోగులు ముల్కీ రూల్స్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేశారు.
- 1970, డిసెంబర్ 9న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కుమారయ్య నేతృత్వంలోని బెంచ్ తీర్పునిస్తూ 'ముల్కీ నియమాలు రాజ్యాంగబద్ధమైనవే' అని పేర్కొంది.
- బెంచ్ ఈ తీర్పును జస్టిస్ గోపాలరావు ఎక్బోటే వెలువరించారు.
- అంతకుముందు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పులో పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టంలోని సెక్షన్–3ని కొట్టివేసింది. ఈ తీర్పును గౌరవిస్తూనే హైకోర్టు పై తీర్పును వెలువరించింది.
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టంలోని సెక్షన్–3 రద్దయ్యింది.

**5. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. 1969, మార్చి 28న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విద్యార్థుల నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని తీర్పునిచ్చింది
బి. ఈ తీర్పు పీ లక్ష్మణరావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో వెలువడింది

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**సమాధానం: 1**

**వివరణ:** సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు (1969, మార్చి 28)

- 1969, మార్చి 28న సుప్రీంకోర్టు చివరకు జీవో 36ను కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం హిదయతుల్లా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసం ముల్కీ రూల్స్ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొని ఆంధ్ర ఉద్యోగులను వెనక్కు పంపరాదని తీర్పునిచ్చింది.
- ఈ తీర్పును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం హిదయతుల్లా వెలువరించారు.
- పాత హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్న ముల్కీ రూల్స్‌పై తమ అభిప్రాయం తెలపడానికి కోర్టు నిరాకరించింది.
- సుప్రీంకోర్టు ఈ తీర్పును సచివాలయ ఉద్యోగి ఏవీఎస్ నరసింహారావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో ఇచ్చింది.
- ఈ తీర్పుతో తెలంగాణలో ఉద్యమం హింసాత్మకంగా మారింది. దీంతో కేంద్రం జస్టిస్ వాంఛూ అధ్యక్షతన ఏప్రిల్ 19న న్యాయనిపుణుల సంఘాన్ని నియమించింది.

**6. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. 1972, ఫిబ్రవరి 14న జస్టిస్ ఓబుల్ రెడ్డి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల హైకోర్టు ఫుల్ బెంచ్ 4:1 మెజారిటీతో ముల్కీ నిబంధనలు చెల్లవని తీర్పునిచ్చింది
బి. ఈ తీర్పును విభేదించినది కొండా మాధవ రెడ్డి
సి. ఈ తీర్పును పీవీ నరసింహారావు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**సమాధానం: 4**

**వివరణ:** హైకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు (1972, ఫిబ్రవరి 14)

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1961లో కొంత మందిని పరిశ్రమ శాఖలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా తాత్కాలికంగా నియమించింది.
- 1967లో ప్రభుత్వం వీరిలో కొంతమంది ఆంధ్ర ఉద్యోగులను తొలగించింది.
- ఆ విధంగా తొలగించిన వీ వెంకట రెడ్డి మరికొందరు ఉద్యోగులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేశారు.
- 1972, ఫిబ్రవరి 14న వాదనలు విన్న జస్టిస్ ఓబుల్ రెడ్డి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల హైకోర్టు ఫుల్ బెంచ్ (4:1) ముల్కీ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత చెల్లవని కాబట్టి ఏ సందర్భంలోనూ ముల్కీ నిబంధనలను తిరిగి అమలు జరపరాదని ముల్కీ నిబంధనలు చెల్లవని తీర్పునిచ్చింది.
- ఈ ఐదుగురు న్యాయమూర్తుల్లో మిగతా నలుగురి తీర్పుతో విభేదించిన న్యాయమూర్తి– కొండా మాధవ రెడ్డి
- జస్టిస్ ఓబుల్ రెడ్డి నేతృత్వంలోని ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పును పీవీ నరసింహారావు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ
ఎస్‌జే ట్యుటోరియల్స్



## మొదటి పేజీ తరువాయి..

### పీజీఈసెట్

**తెలంగాణ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీజీఈసెట్)- 2025 నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈ పరీక్షను జేఎన్‌టీయూహెచ్ నిర్వహిస్తుంది. దీని ద్వారా రాష్ట్రంలోని యూనివర్సిటీలు, అఫిలియేటెడ్ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కాలేజీల్లో ఫుల్ టైం ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.**

- **పరీక్ష విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఉంటుంది.
- **అర్హతలు:** కోర్సును బట్టి బీఈ, బీటెక్, బీఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి
- **ఫీజు:** రూ. 1100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 600
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరి తేదీ:** మే 19
- **పరీక్ష తేదీ:** జూన్ 16 నుంచి 19 వరకు
- **నోట్:** రూ. 250 ఫైన్‌తో మే 22, రూ. 1000 ఫైన్‌తో మే 25, రూ. 2500 ఫైన్‌తో మే 30, రూ, 5000 ఫైన్‌తో జూన్ 2లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వెబ్‌సైట్:** https://pgecet.tgche.ac.in

### ఈసెట్

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఈసెట్) -2025 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. దీని ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమెటిక్స్) విద్యార్థులకు బీఈ, బీటెక్, బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు.**

- **అర్హతలు:** పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమెటిక్స్) ఉత్తీర్ణులైన వారు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఫీజు:** రూ. 900, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 500
- **చివరి తేదీ:** ఏప్రిల్ 19
- **పరీక్ష తేదీ:** మే 12
- **వెబ్‌సైట్:** https://ecet.tgche.ac.in

### లా సెట్

**తెలంగాణ రాష్ట్రంలో 2025-26 కు లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ లాసెట్), పీజీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీజీఎల్‌సెట్) నోటిఫికేషన్ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) విడుదల చేసింది. ఈ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. దీని ద్వారా ఐదేళ్ల ఎల్ఎల్‌బీతో పాటు రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.**

- **అర్హతలు:** మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులకు ఏదైనా డిగ్రీ, ఐదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులకు ఇంటర్మీడియట్, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సులకు ఎల్ఎల్‌బీ లేదా బీఎల్ ఉత్తీర్ణులైన వారు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఫీజు:** లాసెట్‌కు రూ. 900, ఎస్సీ, ఎస్టీలకు రూ. 600, పీజీఎల్ సెట్‌కు రూ. 1100, ఎస్సీ, ఎస్టీలకు రూ. 900
- **చివరి తేదీ:** ఏప్రిల్ 15
- **పరీక్ష తేదీ:** జూన్ 6
- **వెబ్‌సైట్:** Lawcet.tgche.ac.in

### ఐసెట్

**తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఐసెట్) 2025 నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈ పరీక్షను నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) నిర్వహిస్తుంది. దీని ద్వారా రాష్ట్రంలోని యూనివర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో ఫుల్ టైం ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.**

- **అర్హతలు:** కనీసం 50 శాతం (ఎస్సీ, ఎస్టీ, బీసీ 45 శాతం) మార్కులతో ఎంబీఏ కోర్సుకు బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఎం, బీఈ, బీటెక్, బీఫార్మసీ, ఎంసీఏ కోర్సుకు బీసీఏ, బీఎస్సీ, బీకాం, బీఏ (ఇంటర్, డిగ్రీ స్థాయిలో మ్యాథ్స్ సబ్జెక్ట్ చదివి ఉండాలి) ఉత్తీర్ణులైనవారు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఫీజు:** రూ. 750, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 550
- **చివరి తేదీ:** మే 3
- **పరీక్ష తేదీ:** జూన్ 8, 9
- **వెబ్‌సైట్:** icet.tgche.ac.in